క్లుప్తంగా

తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి



డిచ్‌పల్లి: గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. నడిపల్లిలో ఆదివారం ఆయన అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా 2023–24 ఆర్థిక సంవత్సరం గ్రామ పంచాయతీ జమా, ఖర్చులను చదివి విన్పించారు. తాగునీటి సమస్యలపై చర్చించారు. పలు అంశాలపై తీర్మానం చేశారు. పంచాయతీ కార్యదర్శి నిట్టు కిషన్ రావు, మాజీ సర్పంచులు కులాచారి సతీష్ రావు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

జార్జిరెడ్డికి నివాళులు



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో ఆదివారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జార్జిరెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పీడీఎస్‌యూ నాయకులు పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. హైదరాబాద్ చేగువేరా పీడీఎస్‌యూ సంస్థాపకులు జార్జ్‌రెడ్డి జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. సంఘ ప్రతినిధులు జయంతి, ప్రిన్స్, అక్షయ్, గోపి, ప్రదీప్, కార్తీక్ పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



సిరికొండ: మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త నెల్లొల్ల రవీందర్ బీజేపీలో చేరారు. హైదరాబాద్‌లో ఆదివారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆయనకు పార్టీ కండువా వేసి బీజేపీలోకి ఆహ్వానించారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, పార్టీ నేతలు ఉన్నారు.

తెయూలో గ్రాండ్ టెస్ట్



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఆదివారం తెయూ గిరిజన శక్తి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఐఏసీఈ సహకారంతో విద్యార్థులకు గ్రూప్–2 గ్రాండ్ టెస్ట్ నిర్వహించారు. సుమారు 100మందికి పైగా విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఉదయం గ్రూప్–2, మధ్యాహ్నం ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు గ్రాండ్ టెస్ట్ నిర్వహించారు. సంఘ నాయకులు శ్రీనునాయక్, లక్ష్మణ్, సాగర్‌నాయక్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



సిరికొండ: మండల కేంద్రంలో ఆదివారం గోసంగి కుల సంక్షేమ సంఘం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పందిమడుగుకు చెందిన సుంకర పల్లి సాయన్న ఎన్నికయ్యారు. రాష్ట్ర అడ్‌హక్ కమిటీ కోకన్వీనర్ రాజేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రవీందర్, గద్వాల కుమార్, జిల్లా మాజీ అధ్యక్షుడు సాయిచరణ్, ధర్మపురి, భాస్కర్, నర్సయ్య, మోహన్, బాలయ్య, నాగరాజు, ప్రభాకర్, నరేష్, మహేష్, కమిటీ కన్వీనర్ సర్దాని గంగనర్సయ్య పాల్గొన్నారు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి



ఖలీల్‌వాడి: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మైనారిటీ గురుకులాలలో అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని కాంగ్రెస్ మైనారిటీ నేత సయ్యద్‌కైసర్ ఆరోపించారు. అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఆదివారం ఆయన నగరంలోని కాంగ్రెస్ భవన్‌లో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మైనారిటీ గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించలేదని, నియామకాల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. విచారణ జరిపి అక్రమాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.






నగరంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్, బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, పార్టీ నేతలు.. కాంగ్రెస్ భవన్‌లో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, పార్టీ నేతలు.. సీపీ కార్యాలయంలో..

అంబేడ్కర్‌కు ఘన నివాళి



జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు, మేయర్ నీతూకిరణ్..



బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



ఏఐఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..



టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో..



బార్ అసొసియేషన్ ఆధ్వర్యంలో..

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో ఆదివారం రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, వివిధ ప్రజా, విద్యార్థి, ఉద్యోగ సంఘాల నాయకులు అంబేడ్కర్ చిత్రపటం, విగ్రహాలకు పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచనలు భారతదేశానికే కాకుండా ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.జిల్లాకేంద్రంలోని పులాంగ్ చౌరస్తా వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. తెయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో తెలంగాణ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్ ఆరతి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నేడు ప్రపంచ దేశాలన్నీ అంబేడ్కర్ ఆలోచనలను, ఆచరణను ముందుకు తీసుకుపోతున్నాయని ప్రిన్సిపాల్ అన్నారు. నిజామాబాద్‌లో అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంబేడ్కర్ రాజ్యాంగాన్ని సమాజంలోని పీడిత ప్రజలు, బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం రచించాడన్నారు.

రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర..

ఖలీల్‌వాడి: రాజ్యాంగంను మార్చేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని, దీనికి దేశ ప్రజలు సిద్ధం ఉండరని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో అంబేడ్కర్ జయంతి సందర్భంగా వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పులాంగ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగంను గౌరవిస్తుందన్నారు. బీజేపీ మాత్రం అధికారంలోకి వస్తే రాజ్యాంగం మారుస్తామని ప్రచారం చేస్తుందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం కొందరికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తుందని, రైతులు, యువకులను పట్టించుకోవడం లేదన్నారు. పార్టీ నేతలు తాహెర్‌బిన్‌హందాన్, కేశవేణు, గోపి, యాదగిరి తదితరులు ఉన్నారు.



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..



సీపీఎం ఆధ్వర్యంలో..



ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..



తెయూ క్యాంపస్‌లో..



ధర్మారం(బి) గ్రామంలో..



మంచిప్ప గ్రామంలో..



ఘన్‌పూర్ గ్రామంలో..



మోపాల్ మండల కేంద్రంలో..



పెద్దవాల్గోట్ గ్రామంలో..



నిజామాబాద్ బస్టాండ్‌లో అరటిపండ్లు పంపిణీ చేస్తున్న ఆర్ఎం జానీరెడ్డి



పడకల్ గ్రామంలో..



ఇందల్వాయి మండల కేంద్రంలో..



ధర్పల్లి మండలంలో..



మాలమహానాడు ఆధ్వర్యంలో..

సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- కాంగ్రెస్‌లో పలువురి చేరిక



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఇందల్వాయి: రాష్ట్రంలో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. ఇందల్వాయి మండలంలో ఆదివారం ఆయన పర్యటించారు. గన్నారం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం ఇందల్వాయి గ్రామంలో జరిగిన పార్టీ సమావేశంలో పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బీజేపీలకు ఓటు వేస్తే దేశం బాగుపడదన్నారు. కాంగ్రెస్‌ని లోక్‌సభ ఎన్నికల్లో గెలిపించుకుంటే ప్రజలకు అభివృద్ధితో పాటు సామాజిక న్యాయం అందుతుందని అన్నారు. నాయకులు మునిపల్లి సాయిరెడ్డి, భాస్కర్ రెడ్డి, శేఖర్ గౌడ్, ముప్పగంగారెడ్డి, గోపి, ఆనంద్, నవీన్‌గౌడ్, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మండలంలోని మిట్టాపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆదివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని విశ్వసించి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యేను వారు సత్కరించారు. కంచెట్టి గంగాదర్, పాలసాని శ్రీనివాస్, షాదుల్లా, రాజన్న, హబీబ్, గోపు వెంకన్న, లక్కవత్రి అంజనేయులు, రమేష్, ఆనంద్, రఘు, వేణుగోపాల్, నరేష్, యానంపల్లి మురళి పాల్గొన్నారు.

సిద్ధార్థ నగర్‌లో తాగునీటి సౌకర్యం ఏర్పాటు



బోరు మోటారును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సుభాష్‌నగర్: నగరంలోని 10వ డివిజన్ సిద్ధార్థ్ నగర్‌లో ధన్‌పాల్ లక్ష్మీబాయి విఠల్‌గుప్తా ట్రస్ట్ ఆధ్వర్యంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. ట్రస్ట్ ద్వారా వేయించిన బోరుమోటార్‌ను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంబేడ్కర్ జయంతి రోజున ట్రస్ట్ ద్వారా కాలనీవాసులకు నీటిని అందించడం సంతోషంగా ఉందన్నారు. వేసవిలో మంచినీటి కొరత ఉందని తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు కాలనీవాసులు ధన్యవాదాలు తెలియజేశారు. నాయకులు పుట్ట వీరేందర్, శివాజీ, సాయి గౌడ్, రాజు గోనె, నాగరాజు, దళిత్ కల్యాణ్ కమిటీ అధ్యక్షుడు దయానంద్, భీమ్ రావు, దయానంద్, బాబూరావు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

ఆర్మూర్‌టౌన్/బోధన్ టౌన్/బాల్కొండ: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆదివారం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో అగ్నిమాపక శాఖ కార్యాలయాల్లో వారోత్సవాలను ఆదివారం ప్రారంభించారు. ఈ వారోత్సవాలు 14 నుంచి 20 వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో కార్యాలయ అధికారి మధుసూదన్‌రెడ్డి వారోత్సవాలను ప్రారంభించారు. విధి నిర్వహణలో అమరులైన వీరులకు నివాళులర్పించారు. బోధన్ పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక శాఖ వారోత్సవాలను శాఖ అధికారి గంగాదాస్ ప్రారంభించారు. 1944లో ముంబాయిలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో అమరులైన వీరులకు గుర్తుగా ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బాల్కొండ మండల అగ్నిమాపక కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలను హెడ్‌కానిస్టేబుల్ శేఖర్ ప్రారంభించారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

సమాచారం..

నేడు నగరంలో కరెంట్‌కోత

నిజామాబాద్‌నాగారం: నగరంలో సోమవారం విద్యుత్ మరమ్మతుల కారణంగా కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ –2 ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని దుబ్బ, కేసీపీ, పవన్‌నగర్, సంజీవయ్యకాలనీ, అంబేడ్కర్ కాలనీల్లో ఉదయం 9గంటల నుంచి ఉదయం 11.30గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

నేడు కాంగ్రెస్ సమావేశం

సిరికొండ: మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల సమావేశం నిర్వహించనున్నట్లు మండలాధ్యక్షుడు బాకారం రవి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి తదితరులు వస్తున్నట్లు తెలిపారు. మండలంలోని పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలని ఆయన కోరారు.

రాములోరికి కోటి పుష్పార్చన

బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్లలో ఉన్న కోదండ రామాలయంలో రాములోరికి కోటి పుష్పార్చన నిర్వహించారు. ఆలయ 50వ వార్షికోత్సవం సందర్భంగా కోటి పుష్పార్చన నిర్వహించినట్లు పండితులు తెలిపారు. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో రామాయణ పారాయణం చేపట్టారు. శ్రీరామ నామంతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.

బీఆర్ఎస్‌లో చేరిక



నిజామాబాద్‌నాగారం: నగరంలో ఆదివారం బీఎస్పీ నుంచి పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పార్టీ కండువాలు కప్పి, బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అరుణజ్యోతి, వీణగౌడ్, గంగామణి, భాగ్య, విజయ, స్వాతి, శారద తదితరులు ఉన్నారు.

డీఏ విడుదల చేయాలి

రెంజల్: ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సిన నాలుగు పెండింగ్ డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రిటైర్డు ఎస్సై సుదర్శన్‌రాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. గత ప్రభుత్వం చేసిన పొరపాట్లనే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే పెండింగ్ డీఏలను విడుదల చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి మాటిచ్చి మర్చిపోతున్నారని అన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	75,700	వెండి (కిలో)	87,000
22 క్యారెట్స్	69,835	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	30	50	దోసకాయ	15	30
దొండకాయ	20	40	ఆలుగడ్డ	16	30
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	30	50
వంకాయ	40	60	బీట్‌రూట్	20	40
పాలకూర	15	30	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	గీతాంజలి మళ్ళీ వచ్చింది-10.40 టిల్లు స్క్వేర్(తెలుగు)- 1.30, ది ఫ్యామిలీ స్టార్(తెలుగు)- 4.20, 7.30
స్క్రీన్-2	మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు) - 11.00, గీతాంజలి మళ్ళీ వచ్చింది (తెలుగు) - 1.30, 7.35 బడే మియా చోటే మియా(హిందీ)-4.30, 10.25
స్క్రీన్-3	డేర్ (తెలుగు)- 10.30, మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)- 1.45, 4.45, 10.45 మైదాన్ (హిందీ) - 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	మైదాన్ (హిందీ)- 9.15, ది ఫ్యామిలీ స్టార్(తెలుగు)- 1.05, 10.30 టిల్లు స్క్వేర్(తెలుగు)- 4.30, 7.30
స్క్రీన్-2	బడే మియా చోటే మియా- 10.00, 7.05, గాడ్జిల్లా ఎక్స్ కాంగ్(3డీ)- 1.30, గీతాంజలి మళ్ళీ వచ్చింది - 4.05 బడే మియా చోటే మియా (3డీ హిందీ)- 10.35
స్క్రీన్-3	లవ్‌గురు(తెలుగు)-10.15, 7.15, మంజుమ్మల్ బాయ్స్- 1.25, 4.20, గీతాంజలి మళ్ళీ వచ్చింది -10.25
స్క్రీన్-4	మైదాన్ (హిందీ)- 12.00, మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు) - 3.50, 6.35, లవ్ గురు (తెలుగు)-10.25
దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	బడే మియా చోటే మియా (హిందీ) - 11.00 6.00, మైదాన్ (హిందీ)- 2.00 6.00
లలితామహల్	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు)
విజయ్	గీతాంజలి మళ్ళీ వచ్చింది(తెలుగు)